ఒక డాక్టర్.. ఇద్దరు స్టాఫ్‌నర్సులు

- డిప్యుటేషన్ రద్దుతో 10మంది వైద్యులకు మిగిలింది ఒక్కరే..
- ప్రజలకు సక్రమంగా అందని వైద్యసేవలు
- రెండేళ్ల క్రితం అప్‌గ్రేడ్ అయిన సీహెచ్‌సీ


గార్ల సీహెచ్‌సీ

గార్ల: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వైద్యులు, వైద్యసిబ్బంది డిప్యుటేషన్లు రద్దు చేస్తూ జీఓ విడుదల చేయడంతో, గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో ఒక్క డాక్టర్ మాత్రమే మిగిలాడు. గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రి 2ఏళ్ల క్రితం వైద్యవిధాన పరిషత్‌లోకి అప్‌గ్రేడ్ కావడం, మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రి మెడికల్ కళాశాల ఆస్పత్రిగా మారడంతో జిల్లా ఆస్పత్రి నుంచి 10మంది డాక్టర్లు, 14మంది స్టాఫ్‌నర్సులు గార్ల సీహెచ్‌సీకి డిప్యుటేషన్‌పై వచ్చారు. దీంతో మండలంలోని 50వేల మంది ప్రజలు సక్రమంగా వైద్యసేవలు పొందుతున్నారు. సీహెచ్‌సీలో మంచి వైద్యం లభిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్లు, స్టాఫ్‌నర్సు డిప్యుటేషన్లు రద్దు చేస్తూ జీఓ విడుదల చేసింది. దీంతో ఆస్పత్రిలో ఒక డాక్టర్, ఇద్దరు స్టాఫ్‌నర్సులు మాత్రమే మిగిలారు. డిప్యుటేషన్‌పై వచ్చిన 10 మంది డాక్టర్లు, 14 మంది స్టాఫ్‌నర్సులు తిరిగి జిల్లా ఆస్పత్రికి వెళ్లిపోయారు. ప్రతీ రోజు ఆస్పత్రికి 250నుంచి 300వరకు ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. ఒక్క డాక్టర్ ఇంతమందికి వైద్య పరీక్షలు చేయలేకపోతున్నాడు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి డాక్టర్లు, స్టాఫ్‌నర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించి గార్ల సీహెచ్‌సీలో గల ఖాళీలను భర్తీ వెంటనే భర్తీ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివిధ పార్టీల నాయకులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ


సైకిళ్లను అందజేస్తున్న తహసీల్దార్

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని జెడ్పీహెచ్ఎస్‌లో రోటరీ క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో క్లబ్ మెంబర్ తౌనుపునూరి వెంకటేశ్వర్లు(గిరిగిరి) సహకారంతో పేద విద్యార్థినులకు రూ.60వేల విలువైన సైకిళ్లను శనివారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో తహసీల్దార్ దామోదర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈమేరకు ఇనుగుర్తి మండలం కోమటిపల్లి హైస్కూల్, నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామ పాఠశాలకు చెందిన విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కొత్త జగన్మోహన్‌రెడ్డి, జ్యోతి, ఉపాధ్యాయులు రావుల లక్ష్మీ, నరేందర్, కుర్న హరినాథ్, మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ పాల్గొన్నారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి


దరఖాస్తును పరిశీలిస్తున్న డీఈ

నర్సింహులపేట: ప్రభుత్వం అందిస్తున్న 6గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకంలో ఉచిత్ విద్యుత్ పథకంను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గృహజ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ప్రజాపాలన దరఖాస్తు నంబర్, ఇంటి కరెంట్ సర్వే నంబర్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఫోన్‌నంబర్ పరిశీలించారు. అందుబాటులో లేని వారు అట్టి వివరాలకు సంబంధించిన జిరాక్స్‌లను మీటర్ వద్ద ఉంచితే విద్యుత్ సిబ్బంది పరిశీలించి నమోదు చేసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ పాండునాయక్, లైన్‌మన్ మంగీలాల్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిషన్‌నాయక్‌తోపాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

పశుమిత్రలకు వేతనాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న కుంట ఉపేందర్

నెహ్రూసెంటర్: రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 2500 మంది పశుమిత్రలకు కనీస వేతనాలు నిర్ణయించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పశుమిత్రలకు కనీస వేతనం చెల్లించాలని, గుర్తింపుకార్డులు, యూనిఫాం, భీమా, ఈఎఫ్, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. దేశ వ్యాప్త కార్మిక బంద్‌లో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొత్త రజిని, గుగులోత్ ఝాన్సీ, అరుణ పాల్గొన్నారు.

వ్యవసాయ సాగుపై అధ్యయనం


మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో అధ్యయనం చేస్తున్న విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్: వరంగల్ వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి, శనిగపురం గ్రామాల్లో గ్రామీణ వ్యవసాయ సాగు కృషి అనుభవంపై శనివారం అధ్యయనం చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ బలరాం, మల్యాల కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎస్.మాలతి, శాస్త్రవేత్త ఎన్.కిశోర్ కుమార్, జెడ్పీ సీఈఓ రమాదేవి, ఏఈఓ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ, రైతులు పాల్గొన్నారు.

వనరుల చిత్రరూప ప్రదర్శన

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్‌కు సంబంధించిన అగ్రిక ల్చర్ కాలేజీవరంగల్‌కు చెందిన విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలకు ఉపయోగపడే వనరులను చిత్రరూపంలో శనివారం ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు శివలింగారెడ్డి, శ్రీరామ్, సాయితరుణ్‌రెడ్డి, శ్రీకర్ తహసీల్దార్ సూర్యానారాయణ, కేవీకే మల్యాల కోఆర్డినేటర్ మాలతి, ఏఈఓ మురళీ, రామ్మూర్తి పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని కొల్లాపురం గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ విద్యార్థినులు పంటల సాగు విధానంపై రైతుల ద్వారా పరిశీలన చేశారు. మాజీ సర్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు, బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు రైతులను ఏకం చేసి విద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులకు పరిచయం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఏడీ బలరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ హేమశరత్‌చంద్ర, సౌజన్య, విద్యార్థినులు సాహితీ, సంజన, సింధు, తేజస్విని, వినూత్న, ఎంపీటీసీ కవిత వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

ఖమ్మంలో విద్యా, వైజ్ఞానిక మహాసభ


డోర్నకల్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

డోర్నకల్: ఈనెల 11, 12వ తేదీలలో ఖమ్మంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్య, వైజ్ఞానిక మహాసభ నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొంపెల్లి సాయిబాబు తెలిపారు. సీరోలు మండలం మన్నెగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం మహాసభలకు సంబంధించిన ప్రచారపోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రామయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, హెచ్ఎం విమల, ఉపాధ్యాయులు సాహెబ్ అలీ, రామన్న, శ్రీధర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఖమ్మంలో జరుగు విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ శనివారం తెలిపాడు. కార్యక్రమంలో భిక్షపతి, ఉదయ్‌కిరణ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: నేడు ఖమ్మం పట్టణంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా, వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను శనివారం సంఘం మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్ ఆవిష్కరించారు.

ఆర్థికసాయం

గూడూరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు జన్ను రాజు అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం ఎంపీటీసీ కత్తి స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు యాకూబ్‌పాష, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కన్నబోయిన వెంకన్న పరామర్శించారు. బియ్యంతోపాటు రూ.15వేల ఆర్థికసాయం అందించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్ క్వింటా బియ్యం అందించాడు.

బాలల అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

మరిపెడ రూరల్: మహిళలు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సోషల్ సర్వీస్ సొసైటీ (ఎఫ్ఎంఎం) సంస్థ ఫీల్డ్ మండల కోర్డినేటర్ నీరుడు శిరీష సూచించారు. మండలంలోని వీరారం గ్రామంలోని మహిళలకు ఎఫ్ఎంఎం ఆధ్వర్యంలో 'బాలల అక్రమ రవాణా, నిర్మూలన' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, సీపీ రాణి, లావణ్య, సరస్వతి పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు సమ్మెను జయప్రదం చేయండి

నెల్లికుదురు: తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్టు వెహికల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 16న తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని మండల డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు సుదగాని ఉపేందర్‌గౌడ్ అన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో డ్రైవర్లు ప్రవీణ్, అశోక్, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఈనెల 16న దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ఓమ భిక్షపతి, కొత్తపెల్లి రవి, బొల్లం అశోక్ ముంజంపెల్లి వీరన్న, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్/మహబూబాబాద్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శివారులోగల సేవాలాల్ గుడి సన్నిధిలో శంకర్‌నాయక్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది ఏళ్లుగా సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామ సమీపంలో గల సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద ఈనెల 14న బోగ్ బండారో, 15న జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి గుడి వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ గుగులోతు భీమానాయక్, జిల్లా కార్యదర్శి గుగులోతు రాంచందర్, వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు రాందాస్, బానోత్ దాము, మంగిలాల్, నవీన్, రాజు, ఇస్లావత్ నరేష్, వీరన్న పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చిన్నగూడూరు: మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కరపత్రంను శనివారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 15న నిర్వహించే జయంతి ఉత్సవాల్లో రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాలకు రూ.10కోట్లు కేటాయించి సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాదావత్ రంగ్యా, బానోత్ రెడ్డి, గుగులోత్ సుధాకర్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

మరిపెడ: ప్రధాని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బీజేపీ కార్యకర్తలకు సూచించారు. 'గావ్ చోట అభియాన్' కార్యక్రమంలో భాగంగా మండంలోని గుండెపుడి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకురాలు భూక్య కాంతమ్మ, మండల అధ్యక్షుడు బింగి రమేష్, పట్టణ అధ్యక్షుడు లింగం, రమేష్ పాల్గొన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు


అరెస్ట్‌ను చూపుతున్న ఎస్సై

తొర్రూరు రూరల్: మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వడం లేదని సొంత అక్కనే హత్య చేసేందుకు ప్రయత్నించిన తమ్ముడిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీష్ శనివారం తెలిపారు. ప్రధానంగా మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న అనే వ్యక్తి ఈనెల 6న సొంత అక్క దూడపాక ఉప్పలమ్మ వద్ద మద్యం తాగడానికి డబ్బులు కావాలని గొడవకు దిగాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో కోపం పెంచుకున్న వెంకన్న అక్కపై గొడ్డలితో మెడపై నరికేందుకు ప్రయత్నం చేశాడు. తీవ్ర గాయాలైనా ఉప్పలమ్మను స్థానిక ఆస్పత్రికి తరలించారు. హత్యాయత్నానికి పాల్పడిన వెంకన్నను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపాడు.

సంక్షిప్త సమాచారం

దరఖాస్తు చేసుకోవాలి

కురవి: మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష కోసం ఈనెల 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7వ తేదీ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

కేసముద్రం: కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. శనివారం ఆర్ఐ సౌందర్యకి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చానాయక్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎల్‌బీజీ నగర్ ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం చర్చిలో పాస్టర్ మల్లెపాక తిమోతి ఆధ్వర్యంలో చీర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బత్తిని అశోక్ గౌడ్ శనివారం మంచినీటి బోర్, చేతి పంపును ప్రారంభించి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

సర్వేకు సహకరించాలి

మహబూబాబాద్: సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలు అన్నివిధాలా సహకరించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో శనివారం అధికారి చింతల శ్రీనివాస్, సిబ్బంది ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను సేకరించారు.

17నుంచి బ్రహ్మోత్సవాలు

డోర్నకల్: స్థానిక బ్యాంక్ స్ట్రీట్ వేంకటేశ్వరాలయంలో ఈనెల 17నుంచి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ నిర్వాహకులు శనివారం తెలిపారు.

తెలుగుజాతికి గర్వకారణం

డోర్నకల్: మాజీ ప్రధాని దివంగత పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడం తెలుగు జాతికి గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్ శనివారం హర్షం వ్యక్తం చేశాడు.

నివాళి

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాదూరి రామచంద్రారెడ్డి (70) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యుడు డీఎస్ రెడ్యానాయక్ నివాళులర్పించారు. రెడ్యానాయక్ వెంట గుడిపుడి నవీన్, కుడితి మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ తేజావత్ శారద ఉన్నారు.

ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన



డోర్నకల్: ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ స్థానిక రైల్వేస్టేషన్ సెంటర్‌లో శనివారం జానపద కళాబృందం ప్రతినిధి పోలెపాక రమేష్‌బాబు ఆధ్వర్యంలో కళాప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కరుణామైత్రి ప్రతినిధి శిరీష, విజయ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

తొర్రూరు రూరల్: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కర్కాల గ్రామంలో ఉచితంగా చీరలను పంపిణీ చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకుడు పెదగాని సోమయ్య శనివారం తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి దేవేందర్‌రెడ్డి, కొమురయ్య పాల్గొన్నారు.

రూ.10వేల వితరణ

బయ్యారం: మండలంలోని గంధంపల్లి–కొత్తపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం కాంగ్రెస్ నాయకుడు వడ్లమూడి సురేష్ రూ.10వేలను హెచ్ఎం వెంకటేశ్వర్లుకు అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసలయ్య, ఎంపీటీసీ సోమేష్, సొసైటీ డైరెక్టర్ సీతారాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.జబ్బార్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లబోయిన లక్ష్మయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో ఈనెల 16న జరగనున్న సమ్మె వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హుస్సేన్, రాము, కల్యాణ్, ముత్తయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిన్నగూడూరు: విశ్వహిందూ పరిషత్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పులిపాటి నాగన్న, ఉపాధ్యక్షుడిగా జక్కుల ఉప్పలయ్య, కంచర్ల సత్యనారాయణ, కోశాధికారిగా మంగ్యానాయక్, కార్యదర్శిగా వెంకటరమణ, కమిటీ సభ్యులుగా భర్తాపురం కొమిరెల్లి, మాచర్ల నవీన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైద్యశిబిరం

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ పట్టణంలోని 29, 30 వార్డుల్లో సీపీఎం మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపును శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ టి.కుమారస్వామి సారధ్యంలో ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

రైతులను విస్మరించిన ప్రభుత్వం

గార్ల: ఎన్నికల ముందు రూ.2లక్షలు రుణమాఫీ, వరిధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తామని అధికారం చేపట్టిన అనంతరం రైతు సమస్యలను విస్మరించిందని బీజేపీ జిల్లా మహిళా నాయకురాలు జి.నాగమణి ఆరోపించారు. గార్లలో శనివారం ఆమె మాట్లాడారు. ఓటాన్ బడ్జెట్‌లో రుణమాఫీ, బోనస్‌కు సంబంధించిన కేటాయింపులు లేకపోవడం బాధాకరం అన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని విస్తరింపజేయాలి



మరిపెడ రూరల్: ఉపాధి హామీ పథకాన్ని విస్తరించి పని దినాలను 200రోజులకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈమేరకు మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించాడు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న చేపట్టే సమ్మెలో వ్యవసాయ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించాడు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు వెంకన్న, మహేష్, ఎల్లమ్మ, చంద్రయ్య, మంగమ్మ, హేమలత, శోభ, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



తొర్రూరు రూరల్: మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు హరికృష్ణచారి, వెంకన్న, శ్రీనివాసచార్యులు, రత్నశేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, హేమలత, యాకుబీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు జిల్లాస్థాయి కబడ్డీ ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ప్రభుత్వ పాఠశాలలో నేడు ఆదివారం ఉదయం 10గంటలకు సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకట్‌రెడ్డి, కార్యదర్శి తోట సురేష్ శనివారం తెలిపారు. జిల్లాలో ఉన్న కబడ్డీ క్రీడాకారులు, పీఈటీలు సకాలంలో హాజరుకావాలన్నారు. బాల బాలికలు 55కేజీల లోపు, 16ఏళ్ల వయస్సు ఉండాలన్నారు. 2008 మార్చి20 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, ఒరిజినల్ బయోడేటా సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. వివరాలకు 95050 13321, 95505 07030 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



గార్ల: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని తహసీల్దార్ కె.స్వాతిబిందు ఆశ్రమ పాఠశాల వార్డెన్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసీల్దార్ గార్లలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటకాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి



చిన్నగూడూరు: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి వరలక్ష్మీ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్‌ను ఆమె సందర్శించి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంగ్రెస్‌తో అభివృద్ధి సాధ్యం




గూడూరు: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం గుగులోతు భీమానాయక్ అధ్యక్షతన మండల స్థాయి సామాజిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానుకోట జిల్లాకు ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని, పార్టీ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి పాటుపడుతానన్నారు. కార్యక్రమంలో మంగీలాల్, రాందాస్, గోపీ, చందూలాల్, రాంబాబు, సుజాతనాయక్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



నెహ్రూసెంటర్: వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.మాధవి అన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డీహెచ్ఎస్ఓ డాక్టర్ వెంకట్రాములుకు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ.. 3 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, వెంకన్న, రాము, శిరీష, శోభా, శైలజ, లత, యాకలక్ష్మీ, ముఖేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



గార్ల: గార్ల బాలికోన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు గార్ల మండల వాసి శంషాబాద్ ఎయిర్‌పోర్టు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న శనివారం స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రత్నకుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం పోట్ల నాగేశ్వరరావు, అప్పయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, మంజుల, రాంప్రసాద్ పాల్గొన్నారు.